

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

16 అక్టోబర్ 2025 పేజీలు : 08 గురువారం


## ప్రధాని మోదీ మహాసభను

# విజయవంతం చేద్దాం



- నంద్యాల టీడీపీ కార్యాలయంలో సమీక్ష నిర్వహించిన మంత్రి
- నేడు కర్నూల్‌కు రానున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ
- మహాసభ ఏర్పాట్లపై మంత్రులు, అధికారులతో చర్చించిన మంత్రి పొంగూరు నారాయణ

**నెల్లూరు అర్బన్/క్రైమ్, మేజర్‌న్యూస్ :**

భారతదేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హాజరు కానున్న కర్నూలు మహాసభకు కౌంట్ డౌన్ ప్రారంభం కావటంతో ఏర్పాట్లపై మంత్రుల బృందం స్పీడ్ పెంచింది. సహచర మంత్రులతో కలిసి నంద్యాల టీడీపీ కార్యాలయంలో బుధవారం రాష్ట్ర పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ సమీక్ష నిర్వహించారు. టీడీపీ ఆఫీస్‌కు విచ్చేసిన మంత్రుల బృందానికి స్థానిక టీడీపీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. అనంతరం మండలాల వారీగా బస్సుల కేటాయింపు, ఫుడ్ సప్లై, ఇతర ఏర్పాట్లపై మంత్రుల బృందం సుదీర్ఘంగా చర్చించారు. అన్ని ప్రాంతాల నుంచి రేపు ఉదయం 11 గంటలకల్లా బస్సులు కర్నూలు చేరుకోవాలని మంత్రులు సూచించారు. జనసేన, బీజేపీ నేతల సమన్వయంతో సభను విజయవంతం చేయాలని మంత్రి నారాయణ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ

-మిగతా 2లో

## నకిలీ లిక్కర్‌పై

# నీచ రాజకీయాలు

- నకిలీ మద్యం మరక నుండి బయటపడేందుకు రోజుకొక కొత్త డ్రామకు తెరలేపుతున్నారు
- మాజీ మంత్రి కాకాణి విమర్శ

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**



నకిలీ మద్యం మూలాలు, నిర్మూలనపై దృష్టి పెట్టకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నీచ రాజకీయాలు చేస్తున్నారని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి విమర్శించారు. బుధవారం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం నకిలీ మద్యం మరక నుండి బయటపడేందుకు రోజుకొక కొత్త డ్రామాకు తెరలేపుతోందని ఆరోపించారు. తాజాగా నకిలీ మద్యాన్ని మాజీ మంత్రి జోగి రమేష్‌కు అంటగట్టే ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. కళ్ళకు కట్టినట్లుగా టీడీపీ నేతలే పాత్రధారులు, సూత్రధారులు అని కనబడుతున్నా.. తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని వివరించారు. అధికార పార్టీలో

-మిగతా 2లో

## దేవాలయాల అభ్యున్నతికి..

# నిధులు మంజూరు చేస్తాం

**ఎమ్మెల్యే సోమిరెడ్డి**



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :**

వెంకటాచలం మండలం కంటేపల్లిలోని శ్రీ కామాక్షి దేవి సమేత శ్రీ ఏకాంబరేశ్వర స్వామి దేవస్థానంలో నూతన ధ్వజస్తంభ ప్రతిష్ట, నంది, నవగ్రహాల ప్రతిష్ట, మహాకుంభాభిషేక మహోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. కార్యక్రమంలో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఏపీ టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్‌కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి, పడమటి గిరిజన కాలనీలో మహాలక్ష్మి దేవస్థానంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ట, తూర్పు గిరిజన కాలనీలో మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో పూజలు, ఎస్సీ కాలనీలో చెన్నకేశవస్వామి దేవస్థానానికి శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే

-మిగతా 2లో




# 15 నుంచి ఇండస్ట్రీ పార్టనర్‌షిప్ డ్రైవ్

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జిల్లాలో ఈ నెల 15 నుండి నవంబర్ 15 వరకు ఇండస్ట్రీ పార్టనర్‌షిప్ డ్రైవ్ నిర్వహించబడుతోందని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల తెలిపారు. బుధవారం కందుకూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఇందుకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యం రాష్ట్రంలో పారిశ్రామిక వృద్ధిని వేగవంతం చేయడం, పెట్టుబడిదారులు, ప్రభుత్వం మధ్య బలమైన భాగస్వామ్యాన్ని ఏర్పరచడమన్నారు. ఈ డ్రైవ్‌లో భాగంగా ఏపీఐఐసీ అధికారులు జిల్లాలో పరిశ్రమల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహిస్తున్నారని, స్థానిక పరిశ్రమల అభివృద్ధి, మౌలిక సదుపాయాల విస్తరణ, కొత్త పెట్టుబడుల ప్రోత్సాహం, మరియు యువతకు ఉద్యోగావకాశాల సృష్టి ఈ డ్రైవ్ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఏపీఐఐసీ ఆధ్వర్యంలో పెట్టుబడిదారులకు భూమి కేటాయింపు, అనుమతుల సమన్వయం, అవసరమైన సౌకర్యాల కల్పన సులభతరం చేయబడుతోందని, పరిశ్రమల వృద్ధికి అనుకూల వాతావరణం సృష్టించడంలో కీలక పాత్ర పోషిస్తోం




దన్నారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలో సమతుల్య పారిశ్రామికాభివృద్ధి సాధించడమే ఏపీఐఐసీ ప్రధాన లక్ష్యమని, పరిశ్రమల ప్రతినిధులు, ఎంఎస్ఎంఈలు, స్టార్టప్‌లు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ఆలోచనలు, పెట్టుబడి అవకాశాలు పంచుకోవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో కందుకూరు సబ్ కలెక్టర్ హిమ వంశీ, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ శివకుమార్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సభ్య సమాజం సిగ్గుపడేలా..

## మైనర్ బాలికపై అత్యాచారం చేసిన తండ్రికి జీవిత ఖైదు జరిమానా




**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :**



కన్న తండ్రే కసాయిగా మారి.. మైనర్ కూతురిపై అత్యాచారం జరిపిన కేసులో నేరం సాక్ష్యాధారాలతో రుజువు కావడంతో జలదంకి మండల పరిధిలోని ఓ గ్రామానికి చెందిన నిందితుడు కర్రా బాలరాజుకు జీవిత ఖైదుతో పాటు 50 వేల రూపాయల జరిమానా విధిస్తూ నెల్లూరు జిల్లా చిన్నారులపై లైంగిక దాడుల అత్యాచార నిరోధక న్యాయస్థానం ఫోక్సో కోర్టు న్యాయమూర్తి సిరిపి రెడ్డి సుమ బుధవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం 2019 జూన్ 24న జలదంకి మండల పరిధిలోని ఓ గ్రామంలో మైనర్ బాలిక ఒంటరిగా ఉండడంతో ఇంట్లో ఎవరు లేని సమయంలో ఆ బాలిక తండ్రే బెదిరించి, అత్యాచారం చేసినట్లు, ఆమె గర్భవతి అయినట్లు, ఇచ్చిన ఫిర్యాదు మేరకు జలదంకి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. అప్పటి కావలి డిఎస్పీ డి.ప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి, చార్జ్‌షీట్ దాఖలు చేయడంతో ప్రాసిక్యూషన్ వారు నేరాన్ని రుజువు చేశారు. నేరం రుజువు కావడంతో నిందితునికి యావజ్జీవ శిక్షతోపాటు 50 వేల రూపాయల జరిమానా విధించారు.

**జిల్లా ఎస్పీ అభినందనలు :**

ఈ కేసులో సమర్థవంతంగా వాదించిన స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ దూబిశెట్టి చంద్రశేఖర్, కేసు దర్యాప్తు చేసిన విచారణ, చార్జ్ షీట్ దాఖలు చేసిన అప్పటి కావలి డీఎస్పీ ప్రసాద్ కోర్టు మానిటరింగ్ సిస్టమ్ ఎస్సై కె.సుమన్, ఫోక్సో కోర్ట్ లైజన్ ఆఫీసర్ ఎం.ఏ.బాదుషా సాక్షులను కోర్టులో హాజరుపరచడంలో సహకరించిన హెడ్‌కానిస్టేబుల్ 261 వి.ఆదిశేషయ్యను జిల్లా ఎస్పీ అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయం బుధవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ.. గుడ్ ట్రయల్ మానిటరింగ్ సిస్టమ్‌ను బలోపేతం చేస్తూ, నెల్లూరు జిల్లా ఎస్పీ డాక్టర్ అజిత వేజెండ్ల నేరస్థులకు కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటున్నారు. మహిళలు, చిన్నారులపై దౌర్జన్యాలు లేదా లైంగిక నేరాలకు పాల్పడిన వారు తప్పనిసరిగా కఠిన శిక్షలు ఎదుర్కో వాల్సి ఉంటుందని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నెల్లూరు పోలీసులు బాధితులకు న్యాయం జరిగేలా పటిష్టమైన సాక్ష్యాలను సేకరించి, నేరస్థులకు శిక్షలు పడే విధంగా చేస్తున్నారు. జిల్లా పోలీసుల కృషి వల్ల ఇప్పటికే అనేక కేసుల్లో నేరస్థులకు శిక్షలు పడుతున్నాయని ఎస్పీ కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొంది.

## ప్రధాని మోదీ మహాసభను విజయవంతం చేద్దాం



*(మొదటి పేజీ తరువాయి)*

మాట్లాడుతూ.. జీఎస్టీలో మార్పుల వల్ల దేశవ్యాప్తంగా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. భారం తగ్గించి ఆదాయాన్ని పెంచేందుకు జీఎస్టీని సులభతరం చేసిన ప్రధాని మోదీ పట్ల కృతజ్ఞతా భావంతో ఉన్నారని తెలిపారు. రాష్ట్ర ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపేందుకు కర్నూలులో గురువారం సభ నిర్వహిస్తున్నామన్నారు. శ్రీశైలంలో దర్శనం చేసుకొని కర్నూలు సభకు ప్రధాని మోదీ హాజరవుతారని తెలియజేశారు. ప్రధాని సభకు అత్యధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మంత్రులు ఎన్ఎండీ ఫరూక్, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, గొట్టిపాటి రవి, పత్తిపాడు ఎమ్మెల్యే రామాంజనేయులు, శాప్ చైర్మన్ రవినాయుడు, నంద్యాల టీడీపీ పరిశీలకులు నరసింహనాయుడు, టీడీపీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాల అభ్యున్నతికి నిధులు మంజూరు చేస్తాం




*(మొదటి పేజీ తరువాయి)*

సోమిరెడ్డి మాట్లాడుతూ.. కంటేపల్లిలో పలు దైవ కార్యక్రమాల్లో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. గ్రామ అభివృద్ధి, దేవాలయాల అభ్యున్నతి కోసం కామన్ గుడ్ ఫండ్ కింద నిధులు మంజూరు చేయించేందుకు సహకరిస్తానన్నారు. గ్రామంలో మంచి కార్యక్రమాలు చేపట్టిన జనసేన నేత బోనుబోయిన ప్రసాద్‌తో పాటు గ్రామస్తులను ఎమ్మెల్యే సోమిరెడ్డి అభినందించారు.

# నకిలీ లిక్కర్‌పై నీచ రాజకీయాలు

*(మొదటి పేజీ తరువాయి)*



ఉన్న వారి నాయకులను రక్షించుకోవడానికి వైసీపీ మాజీ మంత్రి జోగి రమేష్‌కు అంటగట్టే ఆలోచన చేయడం సిగ్గుచేటన్నారు. నకిలీ మద్యం రెండు నెలలుగా జరుగుతుందని సాక్షాత్తు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. జనార్ధన్ రావు మొదటి వీడియోలో జోగి రమేష్ పాత్ర ప్రస్తావన లేదని తెలిపారు. రెండో వీడియోలో జోగి రమేష్ పాత్ర ఉందని, ఆయనే ఈ కుట్రధారుడు అని చెప్పుకొచ్చాడని పేర్కొన్నారు. జయచంద్రారెడ్డి, సురేందర్‌నాయుడుపై వారి హస్తం లేకుండానే బహిష్కరణ వేటు వేశారని ప్రశ్నించారు. స్వయంగా జయచంద్ర రెడ్డి డ్రైవర్ నకిలీ మద్యాన్ని స్కార్పియో ద్వారా సప్లై చేశాడని ఒప్పుకున్నారు. మా వాళ్ళు తప్పు చేశారని స్వయంగా టీడీపీ నేతలే ట్వీట్స్ చేశారు. నిజంగా చిత్తశుద్ధి ఉంటే బారుల్లో, వైన్స్, బెల్టు షాపులో తనిఖీలు జరపాలని కోరారు. ఒక పథకం ప్రకారం ఈ నకిలీ మరకను వైసీపీకి అంటగట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ప్రజలన్నీ గమనిస్తున్నారని కూటమి నాయకుల ప్రవర్తన, కుయుక్తులను ఛీ కొడుతున్నారన్నారు. ప్రభుత్వ పెద్దలు, పోలీస్ ఉన్నతాధికారులు కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. జనార్ధన్ రిమాండ్‌కు వెళ్ళిన 24 గంటల తరువాత రెండో వీడియో ఎలా రిలీజ్ అయిందో చెప్పాలన్నారు. రెండో వీడియో జనార్ధన్‌రావుతో కూటమి పెద్దలు పలికించిన అబద్ధాలన్నారు. జనార్ధన్‌రావు ఎవరు పిలిపిస్తే ఇండియాలో ల్యాండ్ అయ్యాడో చెప్పాలన్నారు. జనార్ధన్‌రావును చట్టబద్ధమైన పోలీస్ విచారణ జరపకుండా వీడియోలు రిలీజ్ చేయడం ఏంటని ప్రశ్నించారు. జయచంద్ర రెడ్డిని ఎందుకు విదేశాల నుండి పిలిపించడం లేదని, లుక్ అవుట్ నోటీసులు ఎందుకు ఇవ్వలేదో చెప్పాలన్నారు. రాష్ట్రంలో అక్రమంగా 75 వేల బెల్టు షాపులు నడుపుతున్నారన్నారు. కల్తీ మద్యాన్ని గుర్తించడానికి ఎలాంటి రైడ్స్ జరపడం లేదని, శాంపిల్స్ తీసి ల్యాబ్‌కు పంపడాలు జరగడం లేదన్నారు. నకిలీ మద్యం ఉందని ఒప్పుకున్నారు కాబట్టి.. యాప్‌ను విడుదల చేశారని చెప్పారు. రాష్ట్రంలో డిస్టిలరీలు, బారులు, బెల్టు షాపులు అన్నీ టీడీపీ నేతల నేతృత్వంలో నడుపుతున్నవేనన్నారు. ప్రజల దృష్టి మళ్లించడానికి మిథున్ రెడ్డి ఇంట్లో దాడులు చేశారన్నారు. కూటమి ప్రభుత్వానికి దమ్ముంటే సీబీఐ విచారణ జరిపించాలని కాకాణి డిమాండ్ చేశారు.


## పబ్లిక్ నోటీసు / PUBLIC NOTICE

సాధారణ ప్రజల దృష్టికి తెలియజేయబడుచున్నది ఏమనగా..
రెడ్ కామ్రేడ్ పార్టీ ఆఫ్ ఇండియా (**Red Comrade Party of India**) అనే పేరుతో ఒక రాజకీయ పార్టీని నమోదు చేయాలనే ప్రతిపాదన చేయబడింది.

**పార్టీ యొక్క ప్రధాన కార్యాలయం ఈ క్రింది చిరునామాలో ఉంది :**

24/1/1028/1, రెవెన్యూ వార్డ్ నంబర్ 24–1, నీలగిరి సంగం, నెల్లూరు – 524004, ఆంధ్రప్రదేశ్.

ఈ పార్టీ 1951 ప్రజాప్రాతినిధ్య చట్టం (**Representation of the People Act**, 1951) లోని సెక్షన్ 29ఏ కింద రాజకీయ పార్టీగా నమోదు కోసం భారత ఎన్నికల కమిషన్, న్యూఢిల్లీకు దరఖాస్తు సమర్పించింది.

**పార్టీ ఆఫీస్ బేరర్ల వివరాలు ఈ క్రింద ఇవ్వబడ్డాయి**

| హోదా | పేరు |
|---|---|
| అధ్యక్షుడు | మహమ్మద్ అఖిల్ అహ్మద్ |
| ప్రధాన కార్యదర్శి | మహమ్మద్ రేహానుద్దీన్ |
| ఖజాంచీ | షేక్ ఇమ్రాన్ |

ఈ పార్టీ రిజిస్ట్రేషన్‌పై ఎవరికైనా అభ్యంతరాలుంటే, వారు తమ అభ్యంతరాలను మరియు వాటి కారణాలను లిఖితపూర్వకంగా కార్యదర్శి (**Political Party Division**), భారత ఎన్నికల కమిషన్, నిర్వాచన్ సదన్, అశోక రోడ్, న్యూఢిల్లీ – 110001కు ఈ నోటీసు ప్రచురించబడిన తేదీ నుండి 30 రోజుల్లోపు పంపవలెను.

# కిమ్స్ హాస్పిటల్ నెల్లూరు నందు అవయవ దానం





**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ఇందుకూరుపేట గ్రామం నెల్లూరు జిల్లాకు చెందిన మాచవరం మల్లికార్జున 12వ తేదీ ఉదయం నిద్ర లేచే సమయానికి కాళ్లు చేతులు కదిలించలేకపోవడంతో మొదటిగా సమీపంలోని ఒక హాస్పిటల్‌లో ఒకరోజు ట్రీట్మెంట్ చేసి బ్రెయిన్ స్ట్రోక్ అని నిర్ధారించారు. ఆయనకు శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు తలెత్తడంతో ఇంటుబేట్ చేసి 13న కిమ్స్ హాస్పిటల్ నెల్లూరుకు తరలించారు. మల్లికార్జునని డాక్టర్ ఉదయ్ కిరణ్ సీనియర్ న్యూరో సర్జన్ పరీక్షించి అతనికి ఇస్కీమిక్ స్ట్రోక్, ఎడమవైపు ఉన్న మిడిల్ సెరిబ్రల్ ఆర్టరీలో పెద్ద స్ట్రోక్, 'పెరిగిన ఇంట్రాక్రానియల్ ప్రెజర్, పుర్రె లోపల ఒత్తిడి పెరగడం మెదడు వాపు, మెదడు మధ్యరేఖ నుండి పక్కకు జరుగుట, ఎడమ వైపు డీకంప్రెసివ్ క్రానియోటమీ, అధిక రక్తపోటు ఉన్నట్లు పేషంట్ అటెండర్లకు తెలియజేశారు. ఆయనకు సర్జరీ చేసిన ఎటువంటి ప్రయోజనం లేదని కుటుంబ సభ్యులకు తెలియజేయడం జరిగింది. అయినా కూడా కుటుంబ సభ్యులు సర్జరీ చేయమని కోరగా డాక్టర్ ఉదయ్ కిరణ్ సర్జరీ చేశారు. అనంతరం అబ్జర్వేషన్ సమయంలో ఆయనను బ్రెయిన్ డెడ్గా నిర్ధారించారు. వైద్య బృందం అవయవ దానం ప్రాముఖ్యతను కుటుంబ సభ్యులకు వివరించారు. పేషంట్ భార్య, కుటుంబ సభ్యులు అవయవదానం చేసేందుకు హృదయపూర్వకంగా అంగీకరించారు. ఈ విషయాన్ని జీవనదాన్ సంస్థకు తెలియజేయగా, జీవనదాన్ ప్రోటోకాల్ ప్రకారం అవయవాల కేటాయింపుకు ప్రభుత్వ ఆదేశాలు జారీ చేశారు. జీవనదాన్ సంస్థ వారు పేషంట్ అవయవాలను కర్నూలు లోని హాస్పిటల్‌కు ఒక కిడ్నీని నెల్లూరు లోని హాస్పిటల్ కు కేటాయించారు. మరణించిన తర్వాత కూడా పలువురి జీవితాల్లో కొత్త వెలుగులు నింపిన మల్లికార్జున మృతదేహానికి కిమ్స్ హాస్పిటల్స్ సిబ్బంది 15వ తేదీ ఉదయం 6 గంటలకు ఘన వీడ్కోలు పలికారు. ఆయన మృతదేహానికి సెక్యూరిటీ, నర్సింగ్, డాక్టర్లు, ఇతర అడ్మినిస్ట్రేటివ్ సిబ్బంది గౌరవ వందనం చేశారు. అనంతరం చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ ఎస్.సతీష్ కుమార్, డాక్టర్ వి.జగదీష్, హెచ్ఓడి ఇంటెన్సివిస్ట్ అనస్థిటిస్ట్, డాక్టర్ కె.ఉదయ్ కిరణ్, న్యూరో సర్జన్, డాక్టర్ పి.నరేష్‌కుమార్, అనస్థిటిస్ట్, డాక్టర్ ఎ.శ్రీధర్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందజేసి కుటుంబ సభ్యులను అభినందించారు. వైద్యులు, జీవనదాన్ బృందం, మల్లికార్జున కుటుంబం చూపిన ఉదాత్త మనసు పలువురికి కొత్త ఆశను నింపింది. మా తండ్రి భౌతికంగా లేకపోయినా, ఆయన అవయవాలు మరొక కుటుంబానికి వెలుగునిస్తే, అదే మాకు శాశ్వత సంతృప్తి' అనే అద్భుతమైన సంకల్పంతో పిల్లలు, కుటుంబ సభ్యులు తమ తండ్రి అవయవ దానానికి అంగీకరించారు.


# సమ సమాజాన్ని సాధించడమే మానవాళి విముక్తికి మార్గం : సీపీఎం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** సీపీఎం నెల్లూరు రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం నుండి సాయంత్రం వరకు సభ్యులకు సహాయక సభ్యులకు రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది. ఈ క్లాసులకు హాజరైన ఎంవి చలపతి సమాజ పరిణామ క్రమాన్ని వివరిస్తూ ఆదిమ కమ్యూనిస్టు సమాజం లోనే సంపద అందరి చేతులలో ఉండి సమిష్టిగా ఆనందంగా జీవించే వారని అయితే ఉత్పత్తి లో మిగులు ఏర్పడిన తర్వాత యుద్ధాలు జరిగి పరిణామ క్రమంలో నేడు సంపద మొత్తం కొంత మంది చేతులలో పోగుబడిపోయి అసమానతలు తీవ్రమయ్యాయని అసమానతలు తగ్గించేందుకు కోసం నేటి ఈ పెట్టుబడిదారీ సమాజాన్ని మార్చ గలిగిన నాడే అది సాధ్యపడుతుందని అన్నారు. దీనికి మనమందరం కృషి చేయాలని తెలిపారు. అనంతరం పార్టీ నిర్మాణం క్లాసును మాదాల వెంకటేశ్వర్లు వివరిస్తూ.. ప్రజా సంఘాలను బలోపేతం చేసుకోవాలని, నిర్మాణ లోపాలను సరిదిద్దుకొని జనంలో పనిచేసి ప్రజా పందా ద్వారా ప్రజాతంత్ర ఉద్యమాన్ని ముందుకు తీసుకువెళ్లాలని కోరారు. ఈ క్లాసులకు ప్రిన్సిపాల్‌గా పూడిపర్తి జనార్ధన్ ఉన్నారు. క్లాసులకు హాజరైన వారిలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆలూరు తిరుపాలు అల్లాడి గోపాల్, మండల నాయకులు అట్లా అనిల్ ముత్యాల నాగయ్య ఎస్కే అబ్దుల్లా పాదర్తి మస్తానయ్య శ్రీపతి వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## పేదల నివసించడానికి వీలు లేకుండా

# హౌసింగ్ కార్పొరేషన్ నిర్మాణాలు చేపట్టింది : బీజేపీ నేత మిడతల రమేష్



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** లక్షల పేదలపక్క గృహాలు అసంపూర్ణంగా ఉన్నాయి. పేదలు నివసించడానికి వీలు లేకుండా హౌసింగ్ కార్పొరేషన్ నిర్మాణాలు చేసిందని జాతీయ మానవ హక్కుల కమిషన్ చైర్మన్ కు బిజెపి నేత మిడతల రమేష్ ఫిర్యాదు చేశారు. రాష్ట్రంలో ఇప్పటివరకు ఎనిమిది లక్షల గ్రహాలు పూర్తయినట్లు పూర్తి బిల్లులు చెల్లించారు. వాస్తవ పరిశీలనలో ఐదు లక్షల గృహాలు పేదల నివసించేందుకు అనువుగా లేవు. హౌసింగ్ శాఖ నిర్వాహకం మూలంగా ఐదు లక్షల మంది లబ్ధిదారులు నాణ్యమైన గృహాలను కోల్పోయారు. హౌసింగ్ శేఖ నిర్మించిన గ్రహాలలో తలుపులు కిటికీలు లేవు. శానిటేషన్ సౌకర్యం లేదు. ఎలక్ట్రిఫికేషన్ సౌకర్యం లేదు. వాటర్ ట్యాంక్ సౌకర్యం లేదు. ఇంటి లోపల పూత పనులు కూడా చేయకుండా నిర్మాణాలు పూర్తి చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ సర్కార్ 18వేల కోట్లు రాష్ట్రానికి అందించింది. ఆ నిధులు పక్కదారి పట్టాయి. 5లక్షల లబ్ధిదారులకు ఆ గృహాలు నివాస యోగ్యంగా లేవు. పేదవారు పేదవారిగా ఉండేటట్టు గృహ నిర్మాణాలు జరిగాయి. జాతీయ మానవ హక్కుల కమిషన్ విచారణ జరిపి పేదలకు నాణ్యమైన పక్కా గృహాలు నిర్మించేలా ఆదేశిం చాలని రమేష్ విజ్ఞప్తి చేశారు. నెల్లూరులో జాతీయ మానవ హక్కుల కమిషన్ సభ్యుల దృష్టికి అసంపూర్ణ గృహాల అంశాన్ని రమేష్ తీసుకువెళ్లారు. సభ్యుల సూచన మేరకు మానవ హక్కుల చైర్మన్ కు మెయిల్ ద్వారా రమేష్ ఫిర్యాదు చేశారు.

# యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోండి : సీఐ

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ను డౌన్లోడ్ చేసు కుని మద్యం నాణ్యత తెలుసుకోవచ్చని ఉదయగిరి ప్రొహిబిషన్, ఎక్సైజ్ సీఐ టీ.లక్ష్మణస్వామి పేర్కొన్నారు. బుధవారం స్థానిక కార్యాలయంలో ఉదయగిరి, దుత్తలూరు, మర్రిపాడు, సీతారామపురం మండలాలకు చెందిన మద్యం దుకాణాల యజమానులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దుకాణంలో మద్యం కొనుగోలు చేసి బాటిల్ను స్కాన్ చేస్తే కల్తీ మద్యమా ప్రభుత్వం తయారు చేసిన మద్యమా అన్న విషయాలను తెలుసు కోవచ్చన్నారు. దుకాణ యజమానులతోపాటు మద్యం వినియోగదారులు ఈ యాప్ను ప్రతిఒక్కరు డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. అనధికార మద్యం విక్రయాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామాల్లో మద్యం బెల్టు దుకాణాలు నిర్వహిస్తే 9440902522 నెంబర్‌కు సమాచారం అందించాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు దీప్తికరంత్, శ్రీనివాసరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సజ్జల రామకృష్ణా రెడ్డి నిర్వహించిన సమావేశానికి హాజరైన ఎమ్మెల్సీ పర్వత రెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** గుంటూరు జిల్లా తాడేపల్లి వైఎస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అనుబంధ విభాగాల అధ్యక్షుడు, వర్కింగ్ ప్రెసిడెంట్లతో బుధవారం వైఎస్ఆర్సిపి స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఇతర అనుబంధ విభాగాల రాష్ట్ర అధ్యక్షులతో కలిసి వైఎస్ఆర్సిపి ఉపాధ్యాయ విభాగం రాష్ట్ర అధ్యక్షులు, వైఎస్ఆర్సిపి నెల్లూరు సిటీ ఇన్ చార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా, మండల గ్రామ, స్థాయిలో అనుబంధ విభాగాల కమిటీలను త్వరితగతిన పూర్తి చేయాలని సజ్జల రామకృష్ణారెడ్డి సూచించారు. ఆయా అనుబంధ సంఘాల కమిటీలను యాక్టివేట్ చేసి క్షేత్రస్థాయిలో పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేలా ప్రోత్సాహం అందించాలని తెలిపారు.

## బహిరంగ ప్రదేశాలలో టపాసులు విక్రయించరాదు



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** జిల్లా ఎస్పీ డా.అజిత వేజెండ్ల, నగర డీఎస్పీ సింధు ప్రియా ఆదేశాల మేరకు నెల్లూరు నగర నవాబుపేట టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో బహిరంగ ప్రదేశాలలో టపాసులు విక్రయించరాదని సీఐ జి.వేణుగోపాల్‌రెడ్డి బుధవారం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా తమ పోలీస్ స్టేషన్ పరిధిలో టపాసులు దుకాణాలు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తప్పవని స్టోన్ హౌస్ పేట ఆర్ఎస్ఆర్ మున్సిపల్ హైస్కూల్ గ్రౌండ్లో మాత్రమే అనుమతి ఉందని అలాకాకుండా ఎక్కడ పడితే అక్కడ టపాసుల దుకాణాలు ఏర్పాటు చేసి విక్రయాలు చేపడితే చర్యలు కఠినంగా ఉంటాయని ప్రభుత్వ నియమా నిబంధనలు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతి ఒక్కరు సహకరించాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. అదేవిధంగా నగర ప్రజలందరికీ సీఐ వేణుగోపాల్‌రెడ్డి ముందస్తు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.

## నేడు జీఎస్టీపై అవగాహన ర్యాలీ

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఉదయగిరి పట్టణంలో గురువారం జీఎస్టీపై అవగాహన ర్యాలీ నిర్వహించనున్నట్లు ఎంపీడీవో బీ.శ్రీనివాసులు బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి మెయిన్ బజార్ మీదుగా పంచాయతీ బస్టాండ్ సెంటర్కు చేరుతోందన్నారు. కావున మండలంలోని అన్ని శాఖల అధికారులు ఈ ర్యాలీలో తప్పనిసరిగా పాల్గొనాలని ఆయన కోరారు.

# ఇచ్చిన మాటను నిలుపుకున్న ఆనం కుటుంబం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా ఆత్మకూరు పట్టణంలో గత నెలలో ఓ కార్యక్రమా నికి హాజరైన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని బొమ్మిరెడ్డి బాలు అనే విద్యార్థి కలిసి తనకున్న ఆరోగ్య సమస్యను వివరించగా వెంటనే స్పందించిన మంత్రి ఆనం ఆ అబ్బాయికి కావాల్సిన వైద్య సేవలను అలాగే ఆ అబ్బాయిని తాము పీ4పథకం ద్వారా దత్తత తీసుకొని వారి అవసరాలను తీర్చిదిద్దేందుకు కావలసిన ఏర్పాటు చూడమని సంబంధిత అధికారులకు మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బుధ వారం బొమ్మిరెడ్డి బాలు కుటుంబాన్ని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి కుమార్తె ఆనం వారసురాలు ఆనం లీలాకైవల్యారెడ్డి దత్తత తీసుకునే కార్యక్రమం నిర్వహించారు. ఆత్మకూరు పట్టణంలోని మునిసిపాలిటీ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆత్మకూరు ఆర్డీవో బి.పావనితోపాటు మున్సిపల్ చైర్పర్సన్ వెంకట రమణమ్మ కమిషనర్ గంగా ప్రసాద్, తహసీల్దారు పి.పద్మజా కుమారి, పట్టణ టిడిపి అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, పట్టణ మున్సిపల్ కౌన్సిలర్లు పట్టణం లోని పీ4 సంబంధిత అధికారులు రాష్ట్ర, స్థానిక తెలుగుదేశం పార్టీ నేతలందరూ అన్ని శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం కుమార్తె ఆనం కైవల్యరెడ్డి మాట్లాడుతూ.. ఆత్మకూరు మండలం బండారు పల్లి గ్రామానికి చెందిన బొమ్మిరెడ్డి బాలు అనే పాలిటెక్నిక్ మొదటి సంవత్సరం చదివే విద్యార్థి తన కాలుకు ఆపరేషన్ కావాలని తమ తండ్రి ఆనం రామనారాయణరెడ్డిని కోరి ఉండడంతో నేడు ఆ బాలుని కుటుంబాన్ని దత్తత తీసుకొని అబ్బాయి చదువుతున్న కళాశాలలో చదువు పూర్తి అయ్యేంతవరకు ఫీజులు అన్ని పూర్తిగా చెల్లిస్తామని అలాగే ఈ అబ్బాయికి కాలు ఆపరేషన్ చేయించి అవసరమైన వైద్య చికిత్సలు అందిస్తామని తెలిపారు. మెస్ ఫీజులకు సంబంధించిన చెక్కును బాలుని కుటుంబానికి కైవల్యారెడ్డి అందించారు. తన సమస్యను తెలిపిన వెంటనే స్పందించిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి తనకు సహాయం చేస్తున్న ఆనం కుమార్తె కైవల్య రెడ్డికి తాను ఎంతో రుణపడి ఉంటానని బొమ్మిరెడ్డి బాలు తెలిపారు. మిగిలిన వారు మాట్లాడుతూ.. ఇచ్చిన మాటను కట్టుబడి ఈ బాలుడికి సహాయం అందిం చేందుకు వారి కుటుంబాన్ని దత్తత తీసుకొని వారి అవసరమైన సహాయం చేసేందుకు ఆనం కైవల్యరెడ్డి ముందుకు రావడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు.

### గర్భవతులు బాలింతలు చిన్నపిల్లల కోసమే

# రాష్ట్రీయ పోషణ మాసం మహోత్సవాల కార్యక్రమలు



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ పరిధిలో సెప్టెంబర్ 17వ తేదీ నుండి అక్టోబర్ 16వ తేదీ వరకు 8వ రాష్ట్రీయ పోషణ మాసం మహోత్సవాల కార్యక్రమంలో భాగంగా నెల్లూరు అర్బన్, రూరల్ ప్రాజెక్టు పరిధిలోని బుధ వారం 9వ డివిజన్ బంగ్లా తోట నందు 4 అంగన్వాడి కేంద్రాల్లో 8వ రాష్ట్రీయ పోషణమాసం మహోత్సవాలు ఐసీడీఎస్ సూపర్వైజర్ వి.శకుంతల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ వి శకుంతల మాట్లాడుతూ.. గర్భవతులు బాలింతలకు పౌష్టికాహారం గురించి తెలియజేస్తూ మొలకెత్తిన గింజలు, చిరుధాన్యాల యొక్క ఆవశ్యకతను తెలియజేశారు. అలాగే ఆకుపచ్చ కూరలు తీసుకోవాలి. అలాగే గర్భవతులు, బాలింతలు పండ్లు, పాలు సమయాపాలన పాటించాలని మధ్యాహ్నం సమయంలో కొంత సేపు విశ్రాంతి తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సరిత, ఆశా వర్కర్లు సుకన్య, అంగన్వాడి టీచర్లు ఏ.సునీత, ఎన్ సునీత, లలిత కుమారి, జి.సునీత, అంగన్వాడి హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.

# సర్క్యులర్ ప్రకారం వేతనాలు చెల్లించాలి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఆర్టీసీ డిపో ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ వర్కర్ల వేతనాలను సర్క్యులర్ ప్రకారం అందజేయాలని ఆర్టీసీ కాంట్రాక్టర్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.తులసి రామ్ ఆర్టీసీ మేనేజర్ ఈ.రమేష్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బుధవారం స్థానిక పట్టణంలోని ఆర్టీసీ మేనేజర్ కార్యాలయంలో సిఐటియు నాయకులతో ఆయనను కలిసి ఔట్సోర్సింగ్ కార్మికులకు జరుగుతున్న అన్యాయాలను వివరిస్తూ వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. చట్టాలు అమలు రాష్ట్ర వ్యాప్త పర్యటనలో భాగంగా స్థానిక డిపోను సందర్శించామని ప్రతి డిపోలో ఆరు నెలలకు ఓసారి డిఏ సర్క్యులర్‌ను నోటీస్ బోర్డ్ ద్వారా కార్మికులకు తెలియపరచాలన్నారు. ఆ సర్క్యులర్ ప్రకారం కార్మికులకు వేతనాలు అందజేసే బాధ్యత డిపో మేనేజర్‌పై బాధ్యత అన్నారు. ఆగస్టు 14న వచ్చిన సర్క్యులర్ ప్రకారం వాల్కా డ్రైవర్లకు సింగల్ డ్యూటీ 1000 రూపాయలు డబల్ డ్యూటీ 2000 రూపాయలను అందజేయాలని ఉండగా అందుకు విరుద్ధంగా డబల్ డ్యూటీ చేసిన వారికి 1600 రూపాయలు ఇస్తున్నారన్నారు. ఆఫ్ తర్వాత సెలవు పెడితే వాటిని కూడా రికవరీ చేస్తున్నారని అది చట్టరీత్యా నేరమన్నారు. ఈ సమస్యలపై డిపో మేనేజర్ వెంటనే స్పందించి సర్క్యులర్ ప్రకారం అన్ని అందేలా చూస్తామని నాయకులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కోడె రమణయ్య, గడ్డం నాగేశ్వరరావు పందిళ్ళ వెంకటేశ్వర్లు ఎస్దాని తదితరులు పాల్గొన్నారు.

## నూరు శాతం ఈ-పంట నమోదు చేయాలి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలో వీఆర్వోలు, వీఏఏలు సమష్టిగా పని చేసి నూరు శాతం ఈ–పంట నమోదు చేయాలని తహసీల్దారు ఎల్.రామ్మోహన్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక తహసీల్దారు కార్యాలయంలో మండల వ్యవసాయాధికారి విజయభాస్కర్‌తో కలిసి సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ–పంట నమోదులో మండలం చాలా వెనుకబడి ఉందన్నారు. మండలంలో 26,433 ఎకరాల పంట నమోదు చేయాలని లక్ష్యంగా కాగా ఇప్పటివరకు 6,236 ఎకరాలు మాత్రమే చేయడం జరిగిందన్నారు. ప్రతిరోజు ప్రతి వీఏఏ 200 ఎకరాలకు తగ్గకుండా ఈ–పంట నమోదు చేసి ఈనెల 25వ తేదీలోపు నూరు శాతం పూర్తి చేయాలన్నారు. మండలంలో అర్హులైన కౌలు రైతులకు కార్డులు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిటీ షాజియా, ఏఎస్వో సుమ, వీఆర్వోలు, వీఏఏలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు వేయాలంటూ ధర్నా



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** నిత్యం వందలాది ప్రయాణించే తమ గ్రామాలకు రోడ్డు నిర్మించాలంటూ నల్లపురెడ్డిపల్లి రోడ్డుపై బుధవారం రాస్తారోకో నిర్వహించారు. ఆత్మకూరు పట్టణ సమీపంలోని బట్టేపాడు క్రాస్ రోడ్డు నుండి కనుపూరుపల్లి వరకు రోడ్డును మరమ్మతులు చేపట్టి బాగు చేయాలంటూ ఆ గ్రామస్తులతో కలిసి సిపిఎం పార్టీ మురుగళ్ల శాఖ ఆధ్వర్యంలో ఆ పార్టీ జిల్లా మరియు స్థానిక నేతలు ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఐదు గ్రామాలకు అనుబంధంగా ఉండే ఈ రోడ్డు పూర్తిగా పాడైపోయి వాహనాలు వెళ్లేందుకు ఉపయోగకరం లేకుండా ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని వెంటనే ఇక్కడ రోడ్డు నిర్మించాలంటూ వారు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నేత లక్ష్మీపతితో రైతు సంఘం నేతలు గ్రామస్తులు భారీగా పాల్గొన్నారు.

## నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు : సీఐ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు సర్కిల్ పరిధిలోని ప్రజలకు ముందస్తుగా దీపావళి శుభాకాంక్షలు తెలిపిన సీఐ గంగాధర్ అనుమతులు లేకుండా టపాసులు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బుధవారం జిల్లా ఎస్పీ ఆదేశానుసారం ఆత్మకూరు పట్టణంలోని టపాసుల గోడౌన్లను విక్రయాలను ఆత్మకూరు సిఐ గంగాధర్ అగ్నిమాపక సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ తీసుకుంటున్న జాగ్రత్తలను షాపులలో ఉన్న నిల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా సిఐ గంగాధర్ మాట్లాడుతూ.. దీపావళి పండుగ సందర్భంగా టపాసుల విక్రయదారులు వారికి ఇచ్చిన అనుమతుల ప్రకారమే అమ్మకాలు నిర్వహించాలని తెలిపారు. తయారీదారులు తప్పనిసరిగా సూచనలు పాటిస్తూ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అనుమతులు పొందిన వారు ముందస్తుగా అమ్మకాలు నిర్వహించరాదని తమకు సూచించిన తేదీలలో మాత్రమే టపాసాలు తెచ్చి అమ్మాలని తెలిపారు. వీటిని అతిక్రమిస్తే కఠిన చర్యలు చేపడతామని సూచించారు.

# డీబీఎస్ కళాశాలలో ఏపీజే అబ్దుల్ కలాం జయంతి




**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్నంలో స్థానిక డివిఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం రోజున స్వర్గీయ మాజీ రాష్ట్రపతి అబ్దుల్‌కలాం జయంతిని పురస్కరించుకొని కళాశాల చైర్మన్ జ్ఞాపకార్థంగా ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ విద్యార్థిని విద్యార్థులకు ప్రతిభా అవార్డులను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డాక్టర్ రవికుమార్ హాజరై ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం రెండవ సంవత్సరం మూడో సంవత్సరం నాలుగో సంవత్సరంలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు, పాలిటెక్నిక్ మొదటి, ద్వితీయ సంవత్సరాలలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు కళాశాల చైర్మన్ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ఈ అవార్డులను బహుకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ.. కళాశాల చైర్మన్ శ్రీనివాసనాయుడు పేరుమీద విద్యార్థిని, విద్యార్థులకు ఈ ప్రతిభ అవార్డులు అందించడం, విద్యార్థిని, విద్యార్థులకు ఎంతో ప్రోత్సాహకంగా ఉందని ఇటువంటి అవార్డులు వలన విద్యార్థుల్లో విద్యా ప్రేరణ కోసం అవార్డులు చాలా అవసరమని వారు తెలిపారు. తన తండ్రి జ్ఞాపకార్థంగా వారి పేరు మీద తనయుడు దాంశెట్టి సుధీర్ నాయుడు ఇలా ఏర్పాటు చేయడం పేద విద్యార్థులకు ఎంతో సహకారాన్ని అందించడం అవుతుందని ఈ విషయం ఎంతో హర్షించదగ్గ విషయమని, వారు ఈ కళాశాల గురించి ప్రతిష్టల గురించి వారి తండ్రి చేసిన సేవలు గురించి కూడా వివరించారు. అనంతరం కళాశాల కరస్పాండెంట్ సృజన సుధీర్‌నాయుడు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం కావాలి పరిసర ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యావంతులైన ప్రతి పేద విద్యార్థిని, విద్యార్థులకు ప్రతిభ పురస్కార అవార్డులు ఇవ్వబడుతుందని తెలిపారు. అదేవిధంగా భవిష్యత్తులో ప్రతిభ అవార్డులు ప్రతి సంవత్సరం ఏపీజే అబ్దుల్ కలాం జయంతి రోజున మా తండ్రి దాంశెట్టి శ్రీనివాస్ నాయుడు పేరు మీద ఆయా విభాగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు బహుకరించడం జరుగుతుందని విద్యార్థిని, విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా ఏపీ అబ్దుల్ కలాం జయంతి పురస్కరించి ఒక సామాన్య కుటుంబం నుంచి దేశం అత్యున్నత రాష్ట్రపతి పదవి వరకు ఎదిగి ఆయన జీవితం 'మిస్సైల్ మెన్'గా దేశానికి అందించిన సేవలను విద్యార్థులకు ఎంతో స్ఫూర్తిదాయకమని వారి బోధనలో గుర్తు చేసుకోవడం చాలా ముఖ్యమని తెలిపారు. ఆయన జీవితంలో సాధించిన విజయాలు నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు. అబ్దుల్ కలాం జయంతిని ప్రపంచ విద్యార్థుల దినోత్సవంగా కూడా జరుపుకుంటారని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ టీవీ రావు అనిమి అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ జి.రమేష్ బాబు, కళాశాల డైరెక్టర్ దామిశెట్టి మల్లికార్జునరావు, పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ ఆర్వి రమణయ్య, మురళీకృష్ణ, వాణి ప్రమీల, దామోదర్‌రెడ్డి, శ్రీలత, వేణుగోపాల్, సురేష్, వైవి రావు, గ్లోరీ, దిలీప్, సుమన్, కళాశాల పిడి దాసరి శివసాగర్ కుమార్, అన్ని విభాగాల అధ్యాపక, సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# చేతులు శుభ్రత లేక రోగగ్రస్తులవుతున్నారు..

**జనరల్ ఫిజీషియన్, నారాయణ హాస్పిటల్ డాక్టర్ ఎం.దొరసానమ్మ**



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నేడు ఆధునిక జీవన విధానంలో చేతులు పట్ల అవగాహనలేక చాలామంది రోగగ్రస్తులవుతున్నారని నారాయణ హాస్పిటల్ జనరల్ ఫిజీషియన్ డాక్టర్ ఎం.దొరసానమ్మ అన్నారు. నెల్లూరు, పొగతోటలోని నారాయణ స్పెషాలిటీ హాస్పిటల్ సమావేశ మందిరం నందు నారాయణ హాస్పిటల్ గ్రూప్స్ ఏజీఎం చౌకచర్ల భాస్కర్‌రెడ్డి సహకారంతో బుధవారం, కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (పీఎంపీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా) ఆధ్వర్యంలో నెల్లూరు సిటీ సభ్యులకు గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే (చేతుల పరిశుభ్రత దినోత్సవం) సందర్భంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆమె మాట్లాడుతూ.. పూర్వకాలంలో మన ఇంటికి ఎవరైనా బంధువులు, స్నేహితులు వచ్చినప్పుడు నీళు ఇచ్చి కాళ్లు, చేతులు మొహం కడుక్కొని రమ్మని చెప్పేవారని, నేడు యాంత్రిక జీవన విధానంలో ఆ సాంప్రదాయాన్ని మరిచి ఇంటిలోనికి నేరుగా వస్తున్నారని, బయట దుమ్ము, ధూళిలో తిరిగి వచ్చిన వ్యక్తులపై బ్యాక్టీరియా నిండి ఉంటుందని, అందువలన కాళ్లు, చేతులు శుభ్రపరచుకొని ఇంట్లోనికి రావాలన్నారు. చేతుల పరిశుభ్రత లేకపోవడం వల్లే అనేక వ్యాధులు వ్యాపిస్తున్నాయని, ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని ప్రజలకు చేతుల పరిశుభ్రతపై చైతన్యవంతం చేయవలసిన బాధ్యత ఉందని ఆమె అన్నారు, ముఖ్యంగా ప్రథమ చికిత్స అందించే పీహెచ్‌పీలు మీ దగ్గరకు వచ్చే రోగుల పట్ల అప్రమత్తంగా ఉంటూ రోగిని పరీక్షించిన తర్వాత సబ్బుతో చేతులను శుభ్రపరచుకున్నట్లయితే వ్యాధుల బారిన పడరని అన్నారు. పిల్లలు మట్టిలో ఆడుకొని చేతులు సరిగా శుభ్రం చేసుకోకుండా ఆహారం తీసుకోవడం వలన కడుపునొప్పి, టైఫాయిడ్, అతిసారా, కలరా, బంక విరోచనాలు మరియు శ్వాసకోశ వ్యాధులు వస్తున్నాయని, స్వైన్ ఫ్లూ వంటి ప్రాణాంతక వ్యాధి ఇలాంటి నిర్లక్ష్యం వల్ల కూడా వ్యాపిస్తున్నట్లు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ ఆహారం తినే ముందు, మలవిసర్జన తర్వాత విధిగా, తప్పనిసరిగా చేతులను పరిశుభ్రంగా కడుక్కోవడం ఎంతో ముఖ్యమని తెలియజేశారు. అనంతరం జిల్లా పీ.హెచ్.పీ నాయకులు డాక్టర్ ఎం.దొరసానమ్మను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పీహెచ్‌పీ నాయకులు శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య, దేవరకొండ శ్రీనివాసులు, నరసాపురం ప్రసాద్, ఉప్పలపాటి రామదాసు, నంద్యాల మాలిని, పి.లక్ష్మిరెడ్డి, ఏ.శివకుమార్, హాస్పిటల్స్ సిబ్బంది బి.మహేంద్ర ఎం.స్వాతి, ఆర్.సుజాత తదితరులు పాల్గొన్నారు.

## వీఎస్‌యూ హాస్టల్‌లో వైస్ ఛాన్సలర్ ఆకస్మిక తనిఖీ

**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య అల్లం శ్రీనివాసరావు పినాకిని పురుషుల వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంటశాల, వసతి గదులు, పరిశుభ్రత, భోజనం నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులతో భోజనం, సౌకర్యాలపై చర్చించి భద్రత, సౌకర్యాల మెరుగుదలపై సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ డాక్టర్ ఉదయశంకర్ అల్లం, డాక్టర్ కోట నీలా మణికంఠ పాల్గొన్నారు.



## మురుగు నీటి ప్రవాహాన్ని పరిశీలించిన కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ స్థానిక పూలే బొమ్మ ప్రాంతం నుంచి పర్యటిస్తూ సర్వేపల్లి కాలువలో మురుగు నీటి ప్రవాహాన్ని ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి బుధవారం పరిశీలించారు. వర్షాకాలం నేపథ్యంలో నగర వ్యాప్తంగా డ్రైన్ కాలువల నీరు ప్రధాన మురుగు కాలువలలో కలిసి ప్రవహించే సమయంలో ప్రవాహానికి అడ్డంకిగా లేకుండా పూడికతీత పనులను క్రమం తప్పకుండా చేపట్టాలని సూచించారు. సర్వేపల్లి కాలువలో రిటైనింగ్ వాల్ నిర్మించి ఉన్న ప్రాంతంలో మురుగు నీటి ప్రవాహాన్ని కమిషనర్ పరిశీలించి అధికారులకు వివిధ సూచనలు జారీ చేశారు.

## గిరిజన కాలనీలో డ్రైనేజీ కాలువలు నిర్మించండి

▶ **జనసేన పార్టీ నాయకులు బొబ్బేపల్లి డిమాండ్**



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ముత్తుకూరు గ్రామపంచాయతీ పరిధిలోని కట్ట కింద గిరిజన కాలనీలో డ్రైనేజీ కాలవలు నిర్మాణం చేపట్టాలని సర్వేపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు బొబ్బేపల్లి సురేష్ బాబు అధికారులను కోరారు. బుధవారం ఎంపీడీవో నాగమణికి గిరిజన కాలనీ వాసులతో కలిసి వినతిపత్రం ఇచ్చారు. అదే విధంగా త్రాగునీరు సమస్య కూడా ఉందని పరిష్కారం చేయాలని విజ్ఞప్తి చేశారు. కొందరికి ఆధార్ కార్డులో తప్పులు ఉన్నాయని దీని మూలంగా పింఛన్ రాకుండా ఉందని ఆ కుటుంబాలకు న్యాయం చేయాలని జనసేన పార్టీ నాయకులు ఎంపీడీవోను విజ్ఞప్తి చేశారు. కృష్ణపట్నం పోర్ట్ యాజమాన్యం ముత్తుకూరు గ్రామపంచాయతీని దత్తత తీసుకుందని చెప్పారు. స్థానిక ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో గిరిజన కాలనీకి మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఎంపీడీవో హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## వంట గ్యాస్ పేలి పూరిల్లు దగ్ధం

● **రూ.2.5లక్షల ఆస్తి నష్టం**



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** ఇంట్లో వంట చేస్తుండగా ప్రమాదవశాత్తు ఒక్కసారిగా గ్యాస్ నుంచి మంటలు చెలరేగి పూరిల్లు పూర్తిగా దగ్ధమైన సంఘటన పొదలకూరు మండలంలోని విరువూరులో బుధవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన వెంపులూరు కొండమ్మ ఒక్కటే ఇంట్లో నివాసం ఉంటుంది. ఇంటి పనుల్లో భాగంగా వంట చేసే క్రమంలో గ్యాస్ పొయ్యిను అంటించగా మంటలు ఒక్కసారిగా చెలరేగి ఇంటికి అంటుకున్నాయి. దిక్కుతోచని స్థితిలో కొండమ్మ ఏమి చేయలేక ఇంట్లో నుంచి బయటికి పరుగెత్తింది. ఆ సమయంలో సాయం చేసేందుకు చుట్టుపక్కల ఎవరూ లేకపోవడంతో ఇల్లు మొత్తం అగ్ని కీలల్లో కాలి బూడిదైపోయింది. దీంతో కొండమ్మ కట్టుబట్టలతో మిగిలిపోయింది. తనకున్న కొద్దిపాటి బంగారు నగలు, నగదు, విలువైన ధ్రువీకరణ పత్రాలు మొత్తం మంటల్లో కాలిపోయాయి. సుమారు రూ.2.5లక్షలు ఆస్తి నష్టం వాటిల్లినట్లు బాధితురాలు వాపోయింది. తనకు ఏ ఆధారం లేదని, కట్టుబట్టలతో మిగిలిన తనను ప్రభుత్వం, దాతలు స్పందించి ఆదుకోవాలని ఆమె వేడుకొంటోంది.

# ఏపీజే అబ్దుల్ కలాం 94వ జయంతి వేడుకలు

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో బుధవారం ప్రముఖ రజినిపుణులు డాక్టర్ ప్రభాకర్ నాయుడు వైద్యశాలలో అబ్దుల్ కలాం 94 జయంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ.. అబ్దుల్ కలాం తమిళనాడులోని రామేశ్వరంలో పడవ యజమాని జైన్ లాబ్బిన్ ఆసియమ్మ దంపుతులకు పేద కుటుంబంలో జన్మించారు. ఎంతో కష్టపడి చిన్నప్పటి నుంచి పనిచేసి ఉన్నత శిఖరాలు ఉన్నత పదవులు అధిరోహించి వివాహమును కూడా త్యాజించి భరతమాత ముద్దుబిడ్డగా మిస్సల్మాన్‌గా భారతదేశానికి ఎంతో పేరు ప్రతిష్టలు తీసుకువచ్చారు. భారతదేశానికి 11వ రాష్ట్రపతిగా నిడారం బరులుగా అంకితభావంతో ఆ పదవికే వన్నితెచ్చినటువంటి వ్యక్తి అబ్దుల్ కలాం అని వారు తెలిపారు. కలలు కనండి కలలు సహకారం చేసుకోండి చినిగిన చొక్కా ఆయన తోడుకో కానీ మంచి పుస్తకాన్ని కొనుక్కో అనే జ్ఞానంతో విద్యార్థి లోకానికి ఎంతో ఆకర్షించింది ఒక సందర్భంలో కలాం ప్రసంగిస్తూ, ప్రపంచం



చెడ్డ వారి వలన చెడిపోలేదు చెడును ప్రశ్నించకుండా చేతులు కట్టుకున్న మంచి వారి వలన చెడిపోతుందని తెలిపారు. అబ్దుల్ కలాంలో ఏ విద్యార్థులు అయితే ఇష్టపడతారో వారి మధ్యన ముచ్చటిస్తూ గుండెపోటుతో మృతి చెందిందారు. వారు మరణించే సమయానికి ఆరు ప్యాంట్లు, నాలుగు చక్కాలు, 250 పుస్తకాలు సూట్ కేసులు వారి వద్ద ఉన్నవి, టీవీ, ఏసీ, కార్, కొంత భూమి, బ్యాంకు బ్యాలెన్స్, పెన్షన్ వారి స్వగ్రామం అభివృద్ధికి విరాళంగా అందించడం జరిగింది. తను నీతి నిజాయితీ, నిష్కలంక, ఆభరణము దేశ సేవకేతన జీవితాన్ని అంకితం చేసిన మహోన్నతమైన వ్యక్తి డాక్టర్ అబ్దుల్ కలాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.దిలీప్ కుమార్, మొగల్ సలీం, సాయి చారిటబుల్ ట్రస్ట్, మధుసూదన్ రావు, అభ్యుదయ సేవా సంస్థ, ఖాదర్బాషా, జాగో సేవా సంస్థ, లోక్సత్తా మలకొండ రెడ్డి, విశ్రాంతి ప్రధానోపాధ్యాయులు అజిత్ బాబు, రఫీ, అహ్మద్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్ కళాశాలలో సీపీఆర్ వీక్ అవగాహన




**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో కేంద్ర ప్రభుత్వం సారధ్యంలో కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ వారు మన రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో అక్టోబర్ 13 నుండి 17 వరకు నిర్వహించబడుతున్న సిపిఆర్ వీక్ అవగాహన కార్యక్రమాన్ని ఈ కావలి రెడ్‌క్రాస్ సొసైటీ వారి సహకారంతో అక్టోబర్ 15 2025న రుద్రకోటలోనే ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నందు 2020 ఇస్తారని ప్రోగ్రాం కోఆర్డినేటర్ డి.సుందర్ రాజ్ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై పాలిటెక్నిక్ సిబ్బంది, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఏదైనా ఒక వ్యక్తికి శ్వాస, హృదయం అందమైన ప్రక్రియ ఆగిపోయినప్పుడు సిపిఆర్ చేసి ఏ విధంగా బ్రతికించవచ్చు, ఆ సందర్భంలో ప్రక్కన ఉన్నవారు ప్రధమ చికిత్సను గూర్చి కార్డివో పల్మనరీ రెస్పోసియేషన్ యొక్క ప్రాముఖ్యతను గూర్చి క్షుణ్ణంగా విపులంగా విద్యార్థులతో చర్చించి విద్యార్థులు, కళాశాల అధ్యాపకులకు ప్రత్యక్ష శిక్షణ ఇవ్వడం జరిగింది. కావలి పాలిటెక్నిక్ విద్యార్థులు సేవా దృక్పథాన్ని పెంపొందించుటకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.సుశీల్ కుమార్ ప్రియ, చైర్మన్‌గా ఆంగ్ల అధ్యాపకుడు టి.కృష్ణయ్య ఈ కార్యక్రమానికి కోఆర్డినేటర్‌గా వ్యవహరించినట్లు కళాశాల జూనియర్ రెక్టాస్ గ్రూపులను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రుద్రకోట ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ.సుశీల్ కుమార్ ప్రియా, సివిల్, జనరల్ విభాగాధిపతులు సుబ్బన్న, శ్రీనివాసులురెడ్డి, కృష్ణయ్య, కావల్ రెడ్‌క్రాస్ సొసైటీ డిస్టిక్ ప్రోగ్రాం మేనేజింగ్ కమిటీ మెంబర్ ప్రసన్నకుమార్, రెడ్‌క్రాస్ సభ్యులు కాలయ్య, జూనియర్ రెడ్ క్రాస్ కన్వీనర్, కళాశాల సిబ్బంది, విద్యార్థులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# వీఎస్‌యూలో సీపీఆర్ పై అవగాహన కార్యక్రమం

**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ ప్రాంగణంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సిపిర్ (కార్డివో పల్మనరీ రేసుసైటేషన్)పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య అల్లం శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. ప్రాణాలను రక్షించగలిగే అత్యవసర వైద్య నైపుణ్యాలపై ప్రతి విద్యార్థికి అవగాహన ఉండాలని పిలుపునిచ్చారు. 'జీవితంలో ఎప్పుడైనా అత్యవసర పరిస్థితులు ఎదురైన ప్పుడు, వెంటనే స్పందించి సహాయం చేయగలగడం సమాజానికి ఎంతో ఉపయోగకరం. అందుకే సిపిర్ వంటి ప్రాథమిక వైద్య పద్ధతులు ప్రతి ఒక్కరికి తెలిసి ఉండాలి, అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ వైద్య బృందం విద్యార్థులకు ప్రాక్టికల్ డెమోన్స్ట్రేషన్ ద్వారా గుండె ఆగినప్పుడు లేదా శ్వాస ఆగినప్పుడు తీసుకోవాల్సిన తక్షణ చర్యలైన సిపిర్ విధానాలను వివరించింది.




ముఖ్యంగా చెస్ట్ కంప్రెషన్ టెక్నిక్, రెస్క్యూ బ్రీతింగ్, ఆటోమేటెడ్ డెఫిబ్రిలేటర్ (ఏఈడి) వినియోగం వంటి అంశాలపై ప్రత్యక్ష అవగాహన కల్పించారు. రెడ్‌క్రాస్ నిపుణులు డాక్టర్ ఆరవేటి యశోవాన్, ఎంసీ నెంబర్ దాసరి రాజేంద్రన్, సుధార్ రాజన్ తదితరులు మాట్లాడుతూ, విద్యార్థులను సజాగ్రత్త పౌరులుగా తీర్చిదిద్దడం తమ లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ కె.సునీత, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్ విజయ, రెడ్‌క్రాస్ ప్రతినిధులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు : ఎస్ఐ



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** బాణాసంచా దుకాణాలు నిబంధనలకు లోబడి ఏర్పాటు చేసుకోవాలని నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని పొదలకూరు ఎస్ఐ మహమ్మద్ హనీఫ్ హెచ్చరించారు. స్థానిక పోలీస్ స్టేషన్లో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బాణసంచా దుకాణాల ఏర్పాటులో ఖచ్చితంగా నిబంధనలు పాటించాల న్నారు. అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా, అక్రమంగా ఎక్కడైనా మండలంలో టపాసుల తయారు చేసిన, నిల్వ చేసిన కేసులు నమోదు చేస్తామన్నారు. తపాసుల విక్రయ కేంద్రాల వద్ద అగ్నిప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని లైసెన్స్ దారులకు సూచించారు.

## ఘనంగా ఏపీజే అబ్దుల్ కలాం జయంతి



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరులోని శ్రీ వివేకానంద జూనియర్ కళాశాలలో సామాజిక కార్యకర్త భయ్యపురెడ్డి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం మాజీ రాష్ట్రపతి ఆయన డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ప్రపంచ విద్యార్థుల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశ్రాంతి వైద్య అధికారి మాసిలమని విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. కలాం గొప్పతనాన్ని అతని జ్ఞానాన్ని అందరూ అలవర్చుకొని గొప్ప వాళ్ళు కావాలని విద్యార్థులకు సూచించారు. పెద్ద లక్ష్యాలను ధ్యేయంగా పెట్టుకోవాలని చిన్న లక్ష్యాలను నిర్దేశించుకోవడమే నేరమని విద్యార్థులకు చెప్పినటువంటి ఏపీజే అబ్దుల్ కలాం అన్నారు. ఆయన ఆశయాలను కళాశాల ప్రిన్సిపల్ మద్దూరి గోపాల్‌రెడ్డి కొనసాగిస్తున్నారన్నారు. విద్యార్థులకు కలాం గొప్పతనాన్ని వివరించారు. ఏపీజే అబ్దుల్ కలాం వ్యక్తిత్వాన్ని సాంకేతిక దృక్పథాన్ని, విద్యార్థుల పట్ల వారికి ఉన్న ప్రత్యేక దృష్టిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని ప్రపంచ విద్యార్థుల దినోత్సవం విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మద్దూరి రాజగోపాల్ రెడ్డి, టిడిపి మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి, ఏగినేని శ్రీనివాసరావు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో బోల్తా.. పలువురికి గాయాలు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని కృష్ణంపల్లి గ్రామ సమీపంలో ఆటో బోల్తాపడి పలువురికి తీవ్ర గాయాలైన సంఘటన బుధవారం చోటుచేసుకొంది. వివరాల మేరకు.గ్రామానికి చెందిన పలువురు దుతలూరులోని ఓ బొగ్గు బట్టీ వద్దకు పనికి వెళుతున్నారు. ఈ తరుణంలో గ్రామ శివారున ఆటోకు అడ్డంగా ఒక్కసారిగా గేదె రావడంతో దానిని ఢీకొని బోల్తాపడింది. ఈ ప్రమాదంలో నాగూర్, కాశమ్మ, గోనెపూడి వెంకటయ్య, వెంకటలక్ష్మమ్మ భార్యాభర్తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఆటోడ్రైవర్ కార్తీక్ మరో ఆటోకు ఫోన్ చేసి వారిని చికిత్స నిమిత్తం ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వారిలో తీవ్ర గాయాలైన నాగూర్ను మెరు గైన వైద్యం కోసం ఆత్మకూరు తరలించారు. ఈ ప్రమాదంపై వెంకటయ్య పోలీసలకు ఫిర్యాదు చేయడంతో ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డి విచారణ జరుపుతున్నారు.

## రెండు రోజుల శిక్షణ విజయవంతం

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఎంపీడీఓ కార్యాలయంలో ఓఎస్ఆర్ శిక్షణ కార్యక్రమాలు బుధవారం నాటికి ముగిసినాయి. రెండు రోజులు పాటు జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీలకు సొంత ఆదాయ మార్గాలను అన్వేషించడంలో పంచాయితీ కార్యదర్శులు, సర్పంచ్లు కు శిక్షణ కల్పించినారు. ఈ సందర్భంగా అనేక అంశాల పైన అవగాహన పొందారు. గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రజా ప్రతినిధులతోపాటు అధికారులు కృషి చేయాలని మండల స్థాయి ఉన్నతాధికారులు తెలియజేశారు. కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# 49వ డివిజన్ సంతపేటలో చాయ్ విత్ జనసైనిక్స్

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** 49వ డివిజన్ లోని సంతపేటలో చాయ్ విత్ జనసైనిక్ కార్యక్రమంలో జనసేన నేతలు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 5,65,000 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ స్వాధీనం చేసుకోవడమే కాక పిడిఎస్ రైస్ ని గుర్తించే రాపిడ్ కిట్స్ లను ఆవిష్కరించి పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ గారు పేదల బియ్యం అక్రమ రవాణాకి అడ్డుకట్ట వేయనున్నారు. 40 సంవత్సరాలుగా యధావిధిగా సాగిస్తున్న గ్రామ సచివాలయ వ్యవస్థను పునర్నిమిస్తూ గ్రామ స్వరాజ్యానికి నిఘంటువుగా నిలుస్తున్నారు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వారి ఆశయాలతో సగర్వంగా ముందుకు నడుస్తామన్నారు. సైద్ధాంతిక విలువలతో నడుస్తున్న జనసేన పార్టీకి పనిచేసే నాయకులు, కార్యకర్తలు అంతా ఏకతాటిపై నడవాలని సదుద్దేశంతో చాయ్ విత్ జనసైనిక్స్ అనే కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా సూచించి నడిపిస్తున్న జిల్లా పర్యవేక్షకులు ఏపీ టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్‌తో సూచనలతో సాగుతున్న కార్యక్రమం ఈరోజు 49వ డివిజన్ సంతపేట నందు సరదాగా సాగిన కార్యక్రమంలో స్థానిక నాయకులు హరి, సిటీ పర్యవేక్షకులు, జిల్లా ప్రధాన




కార్యదర్శి గునుకుల కిషోర్, సీనియర్ నాయకులు నూనె మల్లికార్జున యాదవ్, ఐటి వింగ్ కోఆర్డినేటర్ నక్కల శివకృష్, శ్రీకాంత్, సురేష్, గుర్రం కిషోర్, నరహరి, బాలు, పవన్ రెడ్డి, వెంకటేశ్వర్లు రావు, శ్యామ్, జిల్లా సంయుక్త కార్యదర్శి ప్రశాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ మద్యాన్ని అడ్డుకునేందుకే ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** నకిలీ మద్యాన్ని అడ్డుకునేందుకు కూటమి ప్రభుత్వం 'ఏపీ ఎక్సైజ్ సురక్ష' యాప్‌ను తీసుకొచ్చిందని, ఈ యాప్ వైన్ షాప్ లైసెన్స్ దారులు, కొనుగోలు దారులు డౌన్లోడ్ చేసుకోవాలని పొదలకూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ వెంకటేశ్వరరావు అన్నారు

## యాప్‌పై అవగాహన కల్పించిన ప్రొహిబిషన్, ఎక్సైజ్ సీఐ వెంకటేశ్వరరావు

బుధవారం స్థానిక ఎక్సైజ్ కార్యాలయంలో ఎస్.ఐ అంజయ్య,అయ్యప్ప తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ యాప్‌తో మద్యం సీసాపై ఉన్న బార్‌కోడ్‌ను స్కాన్ చేస్తే చాలు అని తెలిపారు. దాని హీల్‌కోడ్, బ్రాండ్ పేరు, సీసా పరిమాణం, బ్యాచ్ ఐడీ, ఎమ్మార్పీ, తయారు చేసిన సంస్థ పేరు, తయారీ తేదీ, ఏ డిపో నుంచి రవాణా అయ్యింది, ఏ దుకాణంలో అమ్మాలి? తదితర సమగ్ర వివరాలు క్షణాల్లో వస్తాయన్నారు. వినియోగదారు ఆ సమాచారాన్ని, సీసాపై ముద్రించి ఉన్న వివరాలతో సరిపోల్చుకుంటే అది అసలైన మద్యమో లేదా నకిలీదో సులువుగా గుర్తించొచ్చునన్నారు. ఈ యాప్‌లో బార్ కోడ్ స్కాన్ చేసినప్పుడు. 'ఎర్రర్, ఇన్‌వాలిడ్ బార్ కోడ్' అని వస్తే అది నకిలీదని అనుమానించొచ్చునన్నారు. అనుమానం కలిగితే 14405 టోల్‌ఫ్రీ నంబర్‌కు, పొదలకూరు సీ.ఐ సెల్ నెం 9440902520 కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చు. ఫిర్యాదుదారు పేరు, వివరాలు, ఫోన్ నంబర్ అన్నీ గోప్యంగా ఉంచి విచారిస్తామన్నారు. మద్యం కొనుగోలు దారులు ఈ యాప్‌లో స్కాన్ చేసుకోవచ్చునన్నారు. ప్రతి మద్యం దుకాణంలో సీసా అమ్మేముందు ఈ యాప్‌లో స్కాన్ చేశాక అమ్మకం పూర్తయితే ఆ విషయం తెలిసిపోతుందన్నారు. దీనివల్ల బెల్ట్ దుకాణాల్లో అమ్మడానికి అవకాశం ఉండదన్నారు. సీసా అమ్మాల్సిన ప్రాంతంతో జియోట్యాగింగ్ అవుతుందన్నారు. అక్కడ కాకుండా మరోచోట అమ్మితే అది నేరమన్నారు. వారిని పట్టుకోవడానికి వీలవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ పరిధిలోని లైసెన్స్ దారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బార్లు, మద్యం షాపుల యజమానులతో సమీక్ష

**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగర పరిధిలోని ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ నందు బార్లు, మద్యం షాపుల యజమానులతో ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఉప కమిషనర్ ఎం.శంకరయ్య బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన యజమానులు, నౌకర్నామ లైసెన్సీలకు తమ వద్ద మద్యం అమ్మకాలు జరిపేటప్పుడు తప్పనిసరిగా 'ఏపీ ఎక్సైజ్ సురక్ష"యాప్ ద్వారా మద్యం బాటిల్లను స్కాన్ చేసి అమ్మకాలు జరపవలసిందిగా సూచించారు. స్కాన్ చేయకుండా బాటిల్లను విక్రయించడం పూర్తిగా నిషేధించబడిందని స్పష్టం చేశారు. అదేవిధంగా బెల్ట్ షాపులు నిర్వహించడం లేదా బెల్ట్ షాపులను ప్రోత్సహించడం నేరమని, అలాంటి చర్యలు గుర్తించిన పక్షంలో లైసెన్స్ రద్దుచేసి చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. మద్యం కొనుగోలు చేసే వినియోగదారులు కూడా ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ ద్వారా బాటిల్ వివరాలను చెక్ చేసుకునే అవకాశం ఉందని దీని ద్వారా కల్తీ మద్యం అమ్మకాలను అరికట్టవచ్చని తెలియజేశారు. ప్రజల సైతం ఈ యాప్ వినియోగంపై అవగాహన పెంచుకోవాలని ఆయన సూచించారు.



అనంతరం ఆయన నగరంలోని పలు వైన్ షాపులను సందర్శించి రిటైలర్ మరియు వినియోగదారులు యాప్ వినియోగం చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ పి రమేష్ బాబు, సబ్ ఇన్స్పెక్టర్లు ఎస్ ప్రభాకర్ రావు,డి. శ్రీధర్, జేకేవీఎస్ మురళీకృష్ణ, శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# సమాజ సేవతో అభివృద్ధికి సరికొత్త నిర్వచనం చంద్రబాబు పి-4 : ఆనం లీలా కైవల్యారెడ్డి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు నియోజకవర్గం బండారుపల్లి గ్రామానికి చెందిన బొమ్మిరెడ్డి మల్లీశ్వరి కుటుంబాన్ని మంత్రి ఆనం తనయ ఆనం లీలా కైవల్యా రెడ్డి దత్తత తీసుకున్నారు. బుధవారం ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో అధికారులు, ఎన్‌డిఎ పార్టీ నేతలు, నాయకుల సమక్షంలో మల్లీశ్వరి కుటుంబాన్ని దత్తత తీసుకున్న లీలా కైవల్య ప్రశ్నగించారు. బాలుడి కుటుంబానికి ఆర్థిక సాయం లీలా కైవల్యా అందించారు. ఆత్మకూరు నియోజకవర్గంలో ఇటీవల నాన్న పర్యటనలో.. తనకు ప్రమాద వశాత్తూ కోల్పోయిన కుడి కాలుకు ప్రత్యామ్నాయంగా జైపూర్ కాలు ఏర్పాటుచేయాలని విద్యార్థి బొమ్మిరెడ్డి బాలు విజ్ఞప్తి చేయగా, నాన్న ఆ బాలుడి యోగక్షేమాలు చూసుకుంటామని ఆ కుటుంబానికి ధైర్యం చెప్పారు. నాన్న సూచనల మేరకు ఆ కుటుంబాన్ని తాను దత్తత తీసుకున్నానన్నారు. త్వరలోనే బొమ్మిరెడ్డి బాలుకి జైపూర్ కృత్రిమ కాలును ఏర్పాటు చేయిస్తామన్నారు. పాలిటెక్నిక్ మొదటి సంవత్సరం చదువుతున్న బొమ్మిరెడ్డి బాలు విద్యాభ్యాసం మొత్తం తామే చూసుకుని, ఆ కుటుంబానికి అండగా ఉంటామని ఆనం కైవల్యారెడ్డి పేర్కొన్నారు. బంగారు కుటుంబానికి చెందిన విద్యార్థి బొమ్మిరెడ్డి బాలు తమ కుటుంబానికి మార్గదర్శిగా చేయూతనిచ్చిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి, ఆనం కైవల్యారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# వైభవంగా గౌస్ మొహిద్దిన్ గంధ మహోత్సవం



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన ఏఎస్ పేటలోని దర్గా సజ్జాదానషీన్ షా గులాం నక్ష బంద్ హాఫీజ్ పాషా తండ్రి దర్గా మాజీ పీఠాధిపతి షాగులాం గౌస్ మొహిద్దిన్ ఆరవ గంధ మహోత్సవాన్ని మంగళవారం రాత్రి వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా మహల్ లోని సజ్జాదానషీన్ హాఫీజ్ పాషా ఇంటి నుంచి గంధ కలశాన్ని గలేఫ్ వస్త్రాలు పూల దుప్పట్లను మేళ తాళాలు బాణాసంచా కాల్చుతూ పకీర్ల జవాబుల నడుమ ఊరేగింపుగా దర్గా వరకు తీసుకువెళ్లారు ఈ సందర్భంగా షాగులాం గౌస్ మొహిద్దిన్ సమాధిపై గంధాన్ని పూసి గలీఫ్ వస్త్రాలు పూల దుప్పట్లు కప్పి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు ఈ మేరకు తొలుత దర్గా లోపల ఉన్న శ్రీ హజరత్ ఖాజా నాయబ్ రసూల్ దొరసానమ్మల సమాధుల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు షాగులాం జునైద్ పాషా ఉస్మాన్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర లోకాయుక్త చైర్మన్‌ను వెంటనే నియమించాలి

## ▶ సామాజికవేత్త మాలకొండ రెడ్డి



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** అవినీతిని నియంత్రించడానికి ఏర్పాటై ఖాళీగా ఉన్న లోకాయుక్త చైర్మన్ను నియమించాలనీ లోక్ అదాలత్ సభ్యులు మాలకొండరెడ్డి తెలిపారు. ఈ చట్టంపై అవగాహన పెంచుకొని అవినీతి రహిత సమాజం కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. నష్టపోయిన ఫిర్యాదారుడు కేవలం 150 ద్వారా సత్వర న్యాయం పొందవచ్చునని తెలిపినారు గతంలో రాష్ట్ర లోకాయుక్త చైర్మన్‌గా నిర్వహించిన జస్టిస్ సుభాష్యన్‌రెడ్డి లోకాయుక్త వ్యవస్థకు వన్నెతెచ్చినారని తెలిపారు. న్యాయం కొరకు ఫిర్యాదు అధికారులు ప్రజా ప్రతినిధులు నువిచారించి ఫిర్యాదుదారుడికి న్యాయం జరిగే విధంగా లోకాయుక్త కృషి చేస్తుందని తెలిపారు. ప్రజలు ప్రజాస్వామిక వాదులు పౌర సమస్యలు రాష్ట్ర లోకాయుక్తచట్టము ప్రతి ఒక్కరూ అవగాహన చేసుకుని దీని ద్వారా న్యాయం జరిగేందుకు దీన్ని వినియోగించుకోవాలని కోరారు.

# దేవస్థాన పునర్నిర్మాణ పనులు పరిశీలన



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండలంలోని గుండె మడకల గ్రామంలోని సీతారామ స్వాముల వారి దేవస్థానం పునర్ నిర్మాణ పనులను బుధవారం తిరుమల తిరుపతి దేవస్థానం ఇంజనీర్లు, సిద్ధాంతులు, స్థానిక దేవస్థాన కమిటీ సభ్యులతో కలిసి పరిశీలించారు. గుండె మడకల గ్రామంలో శ్రీ సీతారామ స్వామి దేవస్థానం గతంలో నిర్మాణం అయ్యుండి శిథిల అవస్థకు చేరుకోవడంతో స్థానిక గ్రామ పెద్దలు ఆలయ పునర్ నిర్మాణమునకు తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవాణి ట్రస్టు ద్వారా సుమారు కోటి రూపాయలు అంచనా ఆర్థిక సహాయంతో నిర్మాణం చేపట్టనున్నారు. దేవస్థానంలో భాగంగా ఆలయ ఏఈ మురళి మోహన్, పి సురేంద్ర సహాయక స్తపతి గ్రామానికి విచ్చేసి ఆలయ నిర్మాణ అవసరమైన కొలతలను తీసుకొని మార్కింగ్ ఇచ్చారు. ఈనెల 22వ తేదీన దేవస్థానం శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంకినపల్లి ఓబుల్‌రెడ్డి, వింజమూర్ సొసైటీ అధ్యక్షులు చల్ల వెంకటేశ్వర్లు యాదవ్, నరప నాయుడు, గలి రామ్మోహన్ నాయుడు, చీమల వెంకటరత్నం నాయుడు, చెరుకూరి పేలప నాయుడు, తలసాని నరసింహారెడ్డి, కర్ణం శ్రీనివాస నాయుడు, ఏలేసం శ్రీనివాసరెడ్డి, అంకినపల్లి పుల్లారెడ్డి, అంకినపల్లి శివ శంకర్ రెడ్డి,సర్పంచ్ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ అసిస్టెంట్ సువర్ణ సేవలు అభినందనీయం

## డిప్యూటీ డైరెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి



**నెల్లూరు, కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తూ పదోన్నతి పొందిన గుండాబత్తిన సువర్ణ సేవలు అభినందనీయమని డిప్యూటీ డైరెక్టర్ పి.వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. నెల్లూరులోని డిఐపిఆర్‌వో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ జి.సువర్ణ సూపరింటెండెంట్‌గా పదోన్నతి పొంది ఒంగోలులోని సమాచారశాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకుల వారి కార్యాలయానికి బదిలీ అయ్యారు. ఈ మేరకు బుధవారం నెల్లూరులోని కార్యాలయంలో ఆత్మీయ అభినందన సభ ఆ శాఖ డిప్యూటీ డైరెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిఐపిఆర్‌వో కార్యాలయ అధికారులు, సిబ్బంది సువర్ణ పనితీరును ప్రశంసించారు. ఆమె పదోన్నతి పొందడం పట్ల ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. డిప్యూటీ డైరెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. గృహిణిగా, ఉద్యోగిగా సువర్ణ పనితీరు మహిళలందరికీ ఆదర్శమని కొనియాడారు. ఎన్‌జివో సంఘం మహిళా ఉద్యోగుల జాయింట్ సెక్రటరీగా కూడా ఆమె ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళుతున్నట్లు చెప్పారు. ఆమె సూపరింటెండెంట్‌గా మంచి పనితీరు కనబరిచి కార్యాలయానికి మంచి పేరు తేవాలని ఈ సందర్భంగా డీడీ వేణుగోపాల్‌రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీఈ శివశంకర్‌రావు, డివిజనల్ పిఆర్‌వో రవికుమార్, ఏపిఆర్‌వో రవీంద్రబాబు, సీనియర్ అసిస్టెంట్ ఖాదర్ మస్తాన్, పిఆర్‌వో వినోద్‌కుమార్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎంపీడీఓ కార్యాలయంలో సర్వసభ సమావేశం




**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం మండల పరిషత్ అధ్యక్షులు బి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నెల్లూరు అగ్రికల్చర్ మార్కెటింగ్ చైర్మన్ మనుబోలు శ్రీధర్ రెడ్డి మరియు గుండ్లపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ పముజుల ప్రదీప్ పాల్గొనడం జరిగింది. అనంతరం వారిని ఎంపీపీ బి.విజయకుమార్ శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులతో నెల్లూరు రూరల్ మండలం ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి ఎంవి రమణమ్మ ఆధ్వర్యంలో విద్యుత్ శాఖపై సమీక్ష, గృహ నిర్మాణ శాఖ ప్రగతి పై సమీక్ష, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్) పై సమీక్ష, మహిళా శిశు సంక్షేమ పథకాలు అమలుపై సమీక్ష, వైద్య, ఆరోగ్య శాఖ పై సమీక్ష, నీటిపారుదల శాఖ నందలి పనులపై సమీక్ష, వెలుగు శాఖపై సమీక్ష, విద్యాశాఖపై సమీక్ష, వ్యవసాయ శాఖ, అనుబంధ శాఖల ద్వారా చేపట్టిన పథకాలపై సమీక్ష, పలు శాఖలపై మండల స్థాయి అధికారులు పలు గ్రామాల సర్పంచులు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ, మండల కో ఆప్షన్ మెంబర్ సయ్యద్ మీరా మొయిద్దీన్, అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వీఎస్‌యూలో అబ్దుల్ కలాం జయంతి వేడుకలు



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో భారత మాజీ రాష్ట్రపతి, భారతరత్న, మిస్సైల్ మ్యాన్ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ ప్రాంగణంలోని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం భవనంలో ఉన్న ఆయన విగ్రహానికి వైస్ ఛాన్సలర్ ఆచార్య అల్లం శ్రీనివాసరావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వైస్‌ఛాన్సలర్ ఆచార్య అల్లం శ్రీనివాసరావు మాట్లాడుతూ.. డాక్టర్ కలాం భారత యువతకు శాశ్వత స్ఫూర్తిప్రదాత అని, ఆయన జీవితం క్రమశిక్షణ, కృషి, నిబద్ధతలకు ప్రతీకగా నిలిచిందన్నారు. సాధారణ కుటుంబం నుండి దేశ ప్రథమ పౌరుడిగా ఎదిగిన కలాం గారి జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు. విద్యతో విలువలు విజ్ఞానంతో విజయం అనే ఆయన సూత్రాన్ని విద్యార్థులు తమ జీవితంలో ఆచరించాలని పిలుపునిచ్చారు. తదుపరి విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ కె.సునీత మాట్లాడుతూ.. డాక్టర్ కలాం ఆలోచనలు, ఆయన 'సైన్స్ విత్ స్పిరిట్' అనే దృక్పథం నేటి యువతకు మార్గదర్శకంగా నిలుస్తాయని అన్నారు. కలాం ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని విశ్వవిద్యాలయం విద్యార్థులలో సృజనాత్మకత, ఆవిష్కరణాత్మక ఆలోచనలను పెంపొందించే కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్ విజయ, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొని డాక్టర్ కలాంకు శ్రద్ధాంజలి ఘటించారు. వక్తలు మాట్లాడుతూ, ఆయన చూపిన శాంతి, అభివృద్ధి, విజ్ఞాన మార్గంలో పయనించడమే కలాంకి మనం అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.

## పీఎం సభకు బస్సులు..

## ప్రయాణికులకు అవస్థలు...

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** కర్నూల్లో గురువారం దేశ ప్రధాని నరేంద్రమోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడులు హాజరవుతున్న కార్యక్రమానికి జనసమీకరణ కోసం ఆర్టీసీ బస్సులు తరలి వెళ్లడంతో మంగళవారం ప్రయాణికులు, విద్యార్థులు అవస్థలు పడ్డారు. ఉదయగిరి ఆర్టీసీ డిపో నుంచి పల్లెవెలుగు 17, ఎక్స్‌ప్రెస్లు 12 చొప్పున మొత్తం 29 బస్సులు అనంతపురంకు తరలివెళ్లాయి. ఈ తరుణంలో డిపో పరిధిలోని వివిధ మార్గాల్లో బస్సులు రద్దయ్యాయి. దీంతో బస్టాండ్ ప్రాంతాల్లో స్వస్థలాలకు వెళ్లేందుకు బస్సులకోసం ప్రయాణికులు, విద్యార్థులు ఇబ్బంది పడ్డారు.

## సుందరీ కరణ పనులు పరిశీలన కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ స్థానిక ఆత్మకూరు బస్టాండు ఫ్లైఓవర్ క్రింద ఏర్పాటు చేస్తున్న మొక్కల పెంపకం, ఫెన్సింగ్ ఏర్పాటు తదితర సుందరీకరణ పనులను ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి బుధవారం పరిశీలించారు. మొక్కలను సంరక్షించేందుకు ఏర్పాటు చేస్తున్న ఫెన్సింగ్ నిర్వహణను పటిష్టంగా ఏర్పాటు చేయాలని సూచించారు. ఫ్లైఓవర్ క్రింది భాగం రోడ్డు మార్జిన్ దుకాణాలతో ఆక్రమణలకు గురి కాకుండా, అపరిచిత వ్యక్తులు అభివృద్ధి పనులు జరుగుతున్న ప్రాంతంలో చొరబడకుండా నిరంతరం నిఘా ఉంచాలని సూచించారు. ఫ్లై ఓవర్ క్రింది భాగంలో రోడ్డు మార్జిన్ వ్యాపారాలు నిర్దేశించిన పరిధి దాటకుండా, ట్రాఫిక్ నిర్వహణకు అంతరాయం ఏర్పడకుండా నిరంతరం పర్యవేక్షించాలని కమిషనర్ అధికారులకు సూచించారు.

## ఏకేపీఎల్‌కు రైజింగ్ స్టార్ ఆర్గనైజేషన్ అవార్డు



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** అదాని కృష్ణపట్నం పోర్టు లిమిటెడ్‌కు రైజింగ్ స్టార్ ఆర్గనైజేషన్ అవార్డు వచ్చింది. అవార్డులు వచ్చిన విషయాన్ని బుధవారం కృష్ణపట్నం పోర్టు యాజమాన్యం ఒక ప్రకటన ద్వారా తెలిపింది. క్వాలిటీ సర్కిల్ ఫోరం ఆఫ్ ఇండియా (క్యూసిఎఫ్ఐ) తిరుపతిలో క్వాలిటీ కాన్సెప్ట్-2025 పై నిర్వహించిన 11వ వార్షిక సదస్సులో నాణ్యత, శ్రేష్ఠత పట్ల నిబద్ధత కోసం అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ అవార్డు రావడం జరిగింది. ఆత్మ నిర్భర్ వికాస్ భారత్ పై తమ నాణ్యమైన భావనలు, వినూత్న పరిష్కారాలను ఏకేపీఎల్ సమర్పించింది. మొత్తం ఎనిమిది జట్లు బంగారు అవార్డులను గెలుచుకున్నాయి. ఈ సంవత్సరం క్యూసిఎఫ్ఐ తిరుపతి చాప్టర్ కన్వెన్షన్లో భారతదేశం అంతటా 85 సంస్థలకు చెందిన దాదాపు 300 జట్లు పాల్గొనగా అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్‌కు చెందిన హెల్త్ సేఫ్టీ అండ్ ఎన్విరాన్మెంట్, ఇంజనీరింగ్ సర్వీసెస్ విభాగానికి చెందిన ముగ్గురు ఉద్యోగులు నాణ్యమైన ఉద్యమానికి చేసిన కృషికి వ్యక్తిగత అవార్డులను అందుకున్నారు. కౌశల్ కుమార్ సింగ్‌కు అత్యుత్తమ నాయకత్వం, నాణ్యత పట్ల నిబద్ధత కోసం 'ఛాంపియన్ ఆఫ్ ఎక్సలెన్స్' అవార్డు, మిస్టర్ ఐ.నాణ్యత నిర్వహణలో అసాధారణమైన నైపుణ్యానికి గాను మధుసూధన రావుకు 'స్కిల్ ఛాంపియన్'గా అవార్డు లభించింది. నాణ్యమైన భావనలను ప్రోత్సహించడంలో ఆయన అందించిన అద్భుతమైన మద్దతు, మార్గదర్శకత్వానికి గాను వి.మణికంఠకు 'ఉత్తమ ఫెసిలిటేటర్' అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జగదీష్ పటేల్ మాట్లాడారు. అవార్డులు రావడం సంతోషంగా ఉందన్నారు.

## వివిధ కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డి



**కావలి, మేజర్‌న్యూస్ :** మాజీ ఎమ్మెల్యే ఇటీవల కాలంలో అనారోగ్యంతో కావలి నియోజకవర్గంలో తన అభిమానులు చనిపోయినప్పటికీ రాలేని పరిస్థితిలో ప్రస్తుతం తన అనుచరుడు పద్మనాభరెడ్డి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయంతో కలచివేసింది. వారి అంత్యక్రియలో పాల్గొనడం జరిగింది. అనంతరం విష్ణువర్ధన్ రెడ్డి బుధవారం కావలి మండలం రాజువారి చింతలపాలెం గ్రామంలో భోజనం మాల్యాద్రి వారి భార్య తర్కక్రియల్లో పాల్గొన్నారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే ఇటీవల విష్ణువర్ధన్ రెడ్డి అనుచరులు సుబ్రమణ్య సతీమణి మృతి చెందిన విషయం తెలిసింది. విష్ణువర్ధన్ రెడ్డి దంపతులు వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులు పరామర్శించారు. అలాగే తన ఆరోగ్యం కొన్ని అనివార్య కారణాలవల్ల కొంత మందిని పరామర్శించలేకపోయాననితన అనుచరుల దగ్గర బాధను వ్యక్తపరిచారు.